టెస్ట్ విజేతలకు బహుమతుల ప్రదానం

ప్రజాశక్తి-పెరవలి

కానూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంబేద్కర్ సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ప్రథమ బహుమతి కోడూరి లిఖిత, ద్వితీయ బహుమతి వై.శ్రేష్ట, తృతీయ బహుమతి టి.అభిషేక్‌కు అందజేశారు. పోటీల్లో పాల్గొన్న అందరికీ బహుమతులు అందించారు. ఇటువంటి టాలెంట్ టెస్ట్‌ల ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీయవచ్చని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భావన మధుపూర్ణచంద్, పరీక్ష నిర్వాహకుడు న్యాయవాది వెన్నపు సుధాకర్, నేతల అన్వేష్, బూరుగుపల్లి రాజు, కొమ్మిచెట్టు చిన్ని, ఎస్ఎంసి వైస్ చైర్మన్ నరమామిడి శ్రీనివాస్, హెచ్ఎం రామాంజనేయులు, యు.సుధీర్ విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు

76వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం జిల్లావ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు.

ప్రజశక్తి - యంత్రాంగం

రాజమహేంద్రవరం ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో గణతంత్ర దినోత్సవాల్లో జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర విజన్‌లో భాగంగా జిల్లాను అన్నిరంగాల్లో ఆదర్శంగా నిలిపేందుకు కృషి చేస్తున్నామన్నారు. పేదరిక నిర్మూలన, అందరికీ ఉద్యోగ ఉపాధి కల్పన, నైపుణ్యం-మానవ వనరుల అభివృద్ధి, ఇంటింటికీ నీటి భద్రత, రైతు-వ్యవసాయ సాంకేతికత, ప్రపంచస్థాయి పంపిణీ వ్యవస్థ (లాజిస్టిక్స్), ఆరోగ్యం, సంపద, సంతోషం, మహిళల ఆర్థికాభివద్ధి లక్ష్యంగా స్వర్ణాంధ్ర విజన్‌ను రూపొందించారన్నారు. 2027 గోదావరి పుష్కరాలకు ఇప్పటి నుంచే సమగ్ర కార్యాచరణను అమలు చేస్తున్నామన్నారు. సామాజిక భద్రతా పెన్షన్, ఉచిత ఇసుక, అన్నా క్యాంటిన్, మహిళలకు ఉచితంగా వంటగ్యాస్, ఇంటర్మీడియట్ వరకూ మధ్యాహ్నం భోజన పథకం వంటి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తున్నామన్నారు. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారంగా గ్రామ సదస్సులను నిర్వహించి రెవెన్యూ వివాద రహిత గ్రామాలుగా తీర్చిదిద్దుతున్నట్టు తెలిపారు. జిల్లా సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్న మంత్రులకు ప్రజా ప్రతినిధులు, అధికారులు, న్యాయమూర్తులు, పోలీసులకు, స్వచ్ఛంధ సంస్థలు, సిబ్బందికి కలెక్టర్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌పి డి.నరసింహకిషోర్, జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్న రాముడు, రూడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, రూరల్ ఎంఎల్ఎ గోరంట్ల బుచ్చయ్య చౌదరి పాల్గొన్నారు.

కోటిపల్లి బస్టాండ్, స్వాతంత్ర్య సమర యోధుల పార్కు వద్ద సంవిధాన్ ర్యాలీలో పాల్గొన్న రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, రాజమహేంద్రవరం రూరల్ ఎంఎల్ఎ గోరంట్ల బుచ్చియ్యచౌదరి గారు, గోపాలపురం ఎంఎల్ఎ మద్దిపాటి వెంకట రాజు, అనపర్తి ఎంఎల్ఎ నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, జనసేన పార్టీ సిటీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి అనుశ్రీ సత్యనారాయణ, పార్టీ సిటీ అధ్యక్షుడు వై.శ్రీను, పాల్గొన్నారు.

జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్న రాయుడు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో జాతీయ స్ఫూర్తి నింపేలా గణతంత్ర దినోత్సవం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. తొలుత జెసి పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం విద్యార్థులతో కలిసి ఫోటో దిగారు. జాతిపిత మహాత్మా గాంధీ, రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సాంఘిక సంక్షేమ వసతి గృహం బాలికలతో కలిసి వేడుకల్లో జెసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి టి సీతారామ మూర్తి, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.మాధవరావు, జిల్లా సర్వే అధికారి బి.లక్ష్మీ నారాయణ, కలక్టరేట్ ఎఒ ఆలీ పాల్గొన్నారు. ఎస్‌పి కార్యాలయంలో ఎఎస్‌పి ఎన్‌బిఎం.మురళీ కృష్ణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. డిఎస్‌పిలు, సిఐలు పాల్గొన్నారు.

సీతానగరం మండలం కార్యాలయం వద్ద ఎంపిడిఒ భారతి, రెవెన్యూ కార్యాలయం వద్ద తహశీల్దారు ఎ.శ్రీనివాస్, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ రామ్‌కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.

చాగల్లు మండల కార్యాలయం వద్ద ఎంపిడిఒ ఆర్.శ్రీదేవి, రెవెన్యూ కార్యాలయం వద్ద తహశీల్దారు ఎం.మెరికమ్మ, ప్రభుత్వ స్కూల్ వద్ద ఆయా పాఠశాలల హెచ్ఎంలు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

ఉండ్రాజవరం మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిపి పాలాటి యల్లారీశ్వరి మహాత్మా గాంధీ, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాఠశాల విద్యార్థులు జాతీయ గీతాలు ఆలపించారు. ఎంపిడిఒ వివివిఎస్.రామారావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. తహశీల్దార్ పిఎన్‌డి.ప్రసాద్ రాజమహేంద్రవరంలో కలెక్టర్ ప్రశాంతి ద్వారా ఉత్తమ అవార్డు స్వీకరించారు. దీంతో ఆయనను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, ప్రభుత్వ అధికారులు, కార్యాలయాల సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

గోకవరం రంపయర్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం ప్రమీలారాణి ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పలు శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తాళ్లపూడి మండల కార్యాలయం వద్ద ఎంపిడిఒ రమణ, తహశీల్దారు కార్యాలయం వద్ద రవీంద్రనాథ్, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ రామకృష్ణ, మాంటిస్సోరి మీడియం హైస్కూల్ వద్ద కరస్పాండెంట్ అనీష్ కరిబండి విద్యాసంస్థల వద్ద ప్రిన్సిపల్ మురళి, గాంధీ బొమ్మ వద్ద మానవతా ఆధ్వర్యంలో సింహాద్రి జనార్ధనరావు, గజ్జరం పంచాయతీ వద్ద కార్యదర్శి వెంకటేశ్వరమ్మ, ఎద్దేమో హైస్కూల్ వద్ద ప్రధాన ఉపాధ్యాయుడు నాగేంద్ర, అన్నదాత హైస్కూల్ వద్ద టిడిపి నాయకుడు, పారిశ్రామికవేత్త గొరిజాల వెంకటప్రసాద్ జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.

దేవరపల్లి యర్నగూడెంలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ వద్ద అగ్రిజనరల్ మేనేజర్ విజయప్రసాద్ జాతీయ జండా ఆవిష్కరించారు. వైసిపి కార్యాలయం వద్ద మాజీ హోమ్ మంత్రి తానేటి వనిత జెండా ఆవిష్కరించారు. మండల కార్యాలయం వద్ద ఎంపిపి కెవికె.దుర్గారావు జెండా ఆవిష్కరించారు

గోపాలపురం మండల కార్యాలయం వద్ద ఎంపిడిఒ బిఎస్ఎస్ శ్రీనివాస్, రెవెన్యూయ కార్యాలయం వద్ద తహశీల్దారు కె.అజయ్ బాబు, పోలీసు స్టేషన్ వద్ద ఎస్ఐ కె.సతీష్ కుమార్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు.

పెరవలి రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దారు డి.అచ్యుతకుమారి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ సిహెచ్.వెంకట రమణ, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ ఎం.వెంకటేశ్వరరావు జాత్యీ జెండాను ఆవిష్కరించారు. పెరవలి సర్పంచ్ గంగోలు సీతమ్మ, రెవెన్యూ అధికారి పావని, డిప్యూటీ తహశీల్దారు సన్నిబాబు, విఆర్ఒల సంఘం జిల్లా సెక్రెటరీ సొంగరాజు, ఎంపిటిసిలు గుడాల రంగారావు, ఎంపిటిసి రాపాక ప్రమీల, ఎఇ సాయికుమార్, ఎంఇఒ-2 సూర్జాన్, శ్రీనివాస్, ఘంటా శ్రీనివాస్, కెఎన్.శంకర్, జూనియర్ అసిస్టెంట్ సిహెచ్ఎస్.సాయి శ్రీనివాస్ పాల్గొన్నారు.

రాజమహేంద్రవరంలో సంవిధాన్ ర్యాలీలో పాల్గొన్న మంత్రి దుర్గేష్, ఎంపీ పురందేశ్వరి, ఎంఎల్ఎ గోరంట్ల

కలెక్టరేట్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న జెసి చిన్నరాముడు

ఎస్‌పి కార్యాలయంలో...

దేవరపల్లిలో..

గోపాలపురంలో...

ఉండ్రాజవరంలో...

గోకవరంలో...

తాళ్లపూడిలో...

సీతానగరంలో...

పెరవలిలో...

జెండా స్తూపానికి సాగిల పడిన ప్రసాద్

వైద్య ఆరోగ్య శాఖ సహాయకులను ఆదుకోవాలి

ప్రజాశక్తి-నల్లజర్ల

వైద్య ఆరోగ్య శాఖలో సహాయకులను ఆదుకోవావాలని ఎపి పారామెడికల్ కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ జివివి.ప్రసాద్ కోరారు. నల్లజర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆదివారం రిపబ్లిక్ డేలో జెండా వందన సమయంలో ఆయన మోకాళ్లపై కూర్చుని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్య ఆరోగ్య శాఖలో ఇటీవల ప్రభుత్వం తొలగించిన వందలాది మంది ఆరోగ్య సహాయకులకు న్యాయం చేయాలని ఆయన కోరారు. రాష్ట్రంలోని దాదాపు వెయ్యి మంది ఆరోగ్య సహాయకుల కుటుంబాలు ఎంతో ఆవేదనతో తల్లడిల్లిపోతున్నాయన్నారు. ఈ కుటుంబాలకు క్రిస్మస్, కొత్త సంవత్సరం, సంక్రాంతి ఏ ఒక్క పండుగా ఆనందం లేకుండానే కన్నీళ్ల పస్తులతో అత్యంత దీనంగా గడిపాయన్నారు. ఏళ్ల తరబడి వైద్య ఆరోగ్యశాఖలో విశేష సేవలందించి, 50 ఏళ్ల వయసులో ఉద్యోగాలు కోల్పోవడమంటే పరిస్థితి ఎంతటి దుర్భరంగా ఉంటోందోనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వారి పునర్నియామకాలు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని అభ్యర్థించారు.

యథేచ్ఛగా మాంసం విక్రయాలు

ప్రజాశక్తి-కడియం

మండల కేంద్రమైన కడియం, పలు గ్రామాల్లో రిపబ్లిక్ డే రోజున కూడా మాంసం విక్రయాలు యథేచ్ఛగా సాగాయి. జనవరి 26న మాంసం, మద్యం విక్రయాలను నిషేధిస్తూ సంబధిత అధికారులు ముందుగానే ప్రకటనల ద్వారా తెలిపారు. అయినప్పటికీ వాటిని బేఖాతరు చేస్తూ వ్యాపారులు యథావిధిగా అమ్మకాలు కొనసాగించారు. కడియం కెనాల్ రోడ్డును ఆనుకుని కడియం గ్రామ పంచాయతీకి సంబంధించిన షాపుల్లో రోజంతా నిరభ్యంతరంగా మాంసం విక్రయాలు సాగాయి. ఇదే రోడ్డును ఆనుకుని పంది మాంసం విక్రయాలు కూడా యథేచ్ఛగా సాగాయి.

అనారోగ్యంతో హెచ్‌సి మృతి

ప్రజాశక్తి గోపాలపురం

గోపాలపురం పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ దున్నా మధుసూదనరావు (51) అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. మధుసూదన్ రావు స్వగ్రామం దేవరపల్లి కాగా ఆయన 1993లో కానిస్టేబుల్‌గా ఉద్యోగం పొందారు. ఆయన గతంలో గోపాలపురం పోలీస్ స్టేషన్‌లో పనిచేశారు. అనంతరం హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి పొంది పలు పోలీస్ స్టేషన్లలో పని చేశారు. గతేడాది అక్టోబర్ 27న గోపాలపురం పోలీస్ స్టేషన్‌కు బదిలీపై రాగా సుమారు వారం రోజులు పాటు విధులు నిర్వహించారు. అనంతరం ఆయనకు లివర్ సంబంధిత వ్యాధి రావడంతో నవంబర్ నెల నుండి వైద్యం పొందుతున్నారు. ఆరోగ్యం విషమించడంతో ఆదివారం మృతి చెందారు. దీంతో గోపాలపురం పోలీస్ స్టేషన్‌లో, ఆయన స్వగ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

మందకృష్ణకు పలువురి అభినందన

ప్రజాశక్తి-పెరవలి

ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ సేవలను గుర్తించి ప్రభుత్వం పద్మశ్రీ ప్రకటించిన నేపథ్యంలో ఆయనకు పలువురు అభినందనలు తెలిపారు. ఆయన 30 ఏళ్లగా చేసిన సేవలు, ప్రజల పక్షాన ఎన్నో పోరాటాలు చేశారని గుర్తు చేశారు. ఎంఆర్‌పిఎస్ నేతలు సొంగరాజు, ఇ.సూరిబాబు, ఇ.ప్రభాకర్ రావు, ఆర్.విఠల్ అభినందనలు తెలిపారు.

నేడు విశాఖలో పర్యాటక రంగ ఇన్వెస్ట్ మీట్

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

పర్యాటక రంగ అభివద్ధిపై ఈ నెల 27న విశాఖపట్నంలో రీజనల్ ఇన్వెస్ట్ మీట్ ఏర్పాటు చేస్తున్నట్టు రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లో పర్యాటక ప్రాజెక్టులు చేపట్టేందుకు ఈ మీట్‌కు పెట్టుబడి దారులను ఆహ్వానిస్తున్నామని ఆయన తెలిపారు. ఆదివారం స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో ఆయన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. సుమారు 150 మంది ఇన్వెస్టర్లు హాజరు కానున్నారని తెలిపారు. ముందుగా ఆయా నియోజకవర్గాల్లో పర్యాటక ప్రాజెక్టుల గురించి ఎంఎల్ఎలతో సమావేశమై, వారి సూచనలను పరిగణనలోకి తీసుకుని ఆ తర్వాత పెట్టుబడిదారులతో ముఖాముఖీ సమావేశం అవుతామని ఆయన చెప్పారు. ఇందులో కనీసం 15 మందితో ఈ మీట్‌లో ఎంఒయు కుదురుతుందని భావిస్తున్నట్టు ఆయన తెలిపారు. గడిచిన ఐదేళ్లలో పర్యాటక రంగంలో ఎలాంటి అభివృద్ధీ లేదని, కూటమి ప్రభుత్వం వచ్చాక దీనిపై దృష్టి పెట్టిందని ఆయన చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పర్యాటక రంగాన్ని మరింత అభివృద్ధి చేసే దిశ గా అడుగులు వేస్తున్నారు.

టెంపుల్ టూరిజం, ఎకో టూరిజం, వెల్‌నెస్ టూరిజం, కల్చరల్ టూరిజంను కలిపి సర్క్యూట్‌గా ఏర్పాటు చేసి అభివృద్ధి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, తాను కలిసి ఏర్పాటైన కేబినెట్ సబ్ కమిటీలో దీని గురించి చర్చించి, ఒక సమగ్రమైన టూరిజం పాలసీని తీసుకురానున్నట్లు మంత్రి దుర్గేష్ చెప్పారు.

అఖండ గోదావరి, గండికోట ప్రాజెక్టులను రూ.177 కోట్లతో అభివృద్ధి చేయనున్నట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు. కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌ను ఢిల్లీలో కల్సి పర్యాటక ప్రాజెక్టుల గురించి వివరించామని, బెంగుళూరులో వివిధ రాష్ట్రాల టూరిజం మంత్రుల సమావేశంలోనూ ప్రస్తావించామని ఆయన గుర్తుచేశారు. ఈ ప్రాజెక్టులో భాగంగా రూ.98 కోట్లతో అఖండ గోదావరి ప్రాజెక్టు ఉంటుందని, మిగిలిన నిధులతో కడప జిల్లాలో గండికోట ప్రాజెక్ట్ చేపడతారని ఆయన తెలిపారు. అఖండ గోదావరి ప్రాజెక్ట్‌లో భాగంగా హేవలాక్ బ్రిడ్జి అభివృద్ధి, ఘాట్ల అభివృద్ధి ఉంటాయని ఆయన తెలిపారు. 2.7 కిలోమీటర్ల నిడివిగల హేవలాక్ వంతెన 48 అడుగుల వెడల్పుతో 52 స్తభాలు ఉన్నాయని, 18వ స్తంభం నుంచి వివిధ అభివద్ధి పనులు ప్రతిపాదించగా అనుమంతి లభించిందని మంత్రి దుర్గేష్ వివరించారు. రెస్టారెంట్లు, వంటివి అభివృద్ధి చేసి, బ్రిడ్జిని ఆనుకుని ఉన్న బ్రిడ్జి లంకను టూరిజం స్పాట్‌గా చేయాలన్నదే తమ ఉద్దేశమని ఆయన తెలిపారు. బోటింగ్ కూడా ఏర్పాటు చేసి, అన్ని ఘాట్ లను చూస్తూ నదీ విహారం ఉండేలా చేయనున్నట్టు ఆయన సూచించారు. గోదావరి జలాల శుభ్రం చేయడం కూడా ఇందులో భాగమని ప్రభుత్వం ఎన్ని చర్యలు తీసుకున్నప్పటికీ ప్రజలు కూడా గోదావరిని కలుషితం కాకుండా తగు జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఉందని, అప్పుడే ఫలితం కనిపిస్తుందని ఆయన అభిప్రాయ పడ్డారు.

అన్నవరం టెంపుల్ అభివృద్ధికి రూ.25కోట్లతో టెండర్ల ప్రక్రియను సాగుతోందని మంత్రి దుర్గేష్ తెలిపారు. పర్యాటక రంగం అభివృద్ధిలో భాగంగా అహోబిలం, నాగార్జున సాగర్‌లను ఒక్కొక్క ప్రాజెక్ట్‌కు రూ.25 కోట్లతో అభివృద్ధి చేయడానికి ప్రతిపాదించినట్టు ఆయన తెలిపారు.

త్వరలో రూ.100 కోట్లతో సూర్య లంకను పర్యాకంగా అభివృద్ధి చేస్తామన్నారు. టూరిజంలో పెట్టుబడి పెట్టేందుకు వీలుగా దీనికి పరిశ్రమ హోదా కల్పించి రాయితీలను అందించాలని ప్రభుత్వం యోచిస్తోందని ఆయన చెప్పారు. ఆ దిశగా 2025-29 కొత్త టూరిజం పాలసీ కూడా రాబోతోందని ఆయన తెలిపారు. పర్యాటక రంగం అభివృద్ధి కోసం పబ్లిక్, ప్రైవేట్, ప్రజల భాగస్వామ్యంతో ముందుకు వెళుతున్నట్లు ఆయన చెప్పారు.

రాబోయే రోజుల్లో మారేడుమిల్లి ప్రాంతాన్ని పర్యాటక రంగంలో అభివృద్ధి చేస్తామని, భద్రతా ప్రమాణాలను మరింత మెరుగు పరచడం ద్వారా పాపికొండలు విహారయాత్ర మరింత సాఫీగా సాగేలా చూస్తామని ఆయన తెలిపారు. రాబోయే ఐదేళ్లలో పర్యాటక రంగాన్ని అగ్రగామిగా తీసుకెళ్లే దిశగా అమరావతి రివర్ ఫ్రంట్ అంతా పర్యాటక ప్రాజెక్టుగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు సానుకూలంగా ఉన్నారని మంత్రి దుర్గేష్ తెలిపారు. వియత్నాం, కెనడా, ఆస్ట్రేలియా దేశాలనుంచి పర్యాటక రంగంలో పెట్టుబడులకు ముందుకు వస్తున్నారని ఆయన తెలిపారు. తాజ్, ఓబెరాయ్, ఐఆర్‌సిటిసి సంస్థలు ముందుకు వస్తున్నాయని మంత్రి దుర్గేష్ చెప్పారు. ఇందులో ఓబెరాయ్ సంస్థ 5 ప్రాజెక్టులకు సంసిద్ధత వ్యక్తం చేస్తూ, ఒప్పందం చేసుకుందని తెలిపారు.

సినిమా రంగానికి సంబంధించి తరచూ రేట్లకు సంబంధించి జిఒలు ఇవ్వడం, కొందరు కోర్టుకి వెళ్లడం వంటి నేపథ్యంలో ప్రభుత్వం యోనిఫామ్‌గా ఒక పాలసీ తీసుకురావాలని భావిస్తోందని, త్వరలోనే ఇది కార్యరూపం దాలుస్తుందని మంత్రి దుర్గేష్ తెలిపారు. నిర్మాతల మండలి, మా అసోసియేషన్, టెక్నీషియన్స్‌తో సమావేశం నిర్వహించి రాష్ట్రంలో సినిమా పరిశ్రమ అభివద్ధికి సంబంధించి ఒక నిర్ణయం తీసుకుంటామని ఆయన తెలిపారు.

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి కందుల దుర్గేష్

కార్టూ'నిజం'



విన్నియోగదారులపై ట్రూఅప్ ఛార్జీల భారం
అసలు కంటే కొసరే ఎక్కువ...

అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం

ప్రజాశక్తి-చాగల్లు

మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, కొవ్వూరు ఎంఎల్ఎ ముప్పిడి వెంకటేశ్వర రావు ఆదివారం ప్రారంభించారు. మార్కొండపాడు బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్ భవన నిర్మాణానికి శంఖుస్థాపన, మీనానగరంలో సిసి రోడ్ ప్రారంభోత్సవం, కొబ్బరి రైతులకు భారత కోకోనట్ డెవలప్‌మెంట్ బోర్డు ఆఫ్ ఇండియా ద్వారా ఉచితంగా ఇచ్చిన ఎరువులు పంపిణీ, చాగల్లులో రైతు సేవా కేంద్రం ప్రారంభోత్సవంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ పురందేశ్వరి మాట్లాడుతూ రైతులకు కావాల్సిన అన్ని వస్తువులను కేంద్ర ప్రభుత్వం చేస్తోందని, ప్రతి రైతునూ కేంద్ర ప్రభుత్వం ఆదుకుంటుందని, రైతులు ఎరువులు అధికంగా వాడకుండా సేంద్రియ ఎరువును వాడాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో జనసేన పార్టీ అధ్యక్షుడు టివి.రామారావు, ద్విసభ్య కమిటీ సభ్యులు కంఠమని రామకృష్ణ, బిజెపి జిల్లా అధ్యక్షుడు నాగేంద్ర, ఆళ్ల హరిబాబు, సూరపనేని చిన్ని, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవంలో ఎంపీ, ఎంఎల్ఎ

షార్ట్ సర్క్యూట్ కారణంగా కాలిపోయిన పెంకుటిల్లు

షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

ప్రజాశక్తి - సీతానగరం

రఘుదేవపురంలో ఆదివారం తెల్లవారుజామున షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో మేడా సత్యనారాయణకు చెందిన పెంకుటిల్లు పూర్తిగా మంటల్లో కాలి బూడిద అయ్యింది. సత్యనారాయణ, కుటుంబ సభ్యులు అమెరికాలో ఉండటంతో పెను ప్రమాదం తప్పింది. స్థానికుల సమాచారం మేరకు అగ్నిమాపక సిబ్బంది వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. నష్ట అంచనా తెలియాల్సి ఉంది. సంఘటనా స్థలాన్ని పోలీసులు, రెవెన్యూ సిబ్బంది పరిశీలించారు.

నష్టాల బారిన చామంతి రైతులు

ప్రజాశక్తి-కడియం

ఏడాదిపాటు ఎదురుచూసిన సరదాల సంక్రాంతి పండుగ వెళ్ళిపోయింది. కానీ చామంతి సాగు రైతులకు నష్టాలు మిగిల్చింది. క్రిస్మస్, నూతన సంవత్సరం, సంక్రాంతి సందర్భంగా ఇళ్లు, కార్యాలయాలు అలంకరణకు చామంతి మొక్కలను విరివిగా కొనుగోలు చేస్తుంటారు. దేశవ్యాప్తంగా ప్రసిద్ధిగాంచిన కడియం నర్సరీల నుండి ప్రతి ఏటా లక్షలాది మొక్కలు అమ్మకాలు జరుగుతాయి. ఈ ప్రాంత నర్సరీ రైతులు ఈ సీజన్లో చామంతి మొక్కలను అధికంగా ఉత్పత్తి చేస్తారు. ఈ ఏడాది వాతావరణం అనుకూలించడంతో అధిక శాతం మొక్కలు వికసించాయి. ఉత్పత్తి పెరగడం... అమ్మకాలు తగ్గడంతో పలు నర్సరీల్లో కళకళలాడుతూ ఈ రంగురంగుల చామంతులు దర్శనమిస్తూ, సందర్శకులను ట్టుకుంటున్నాయి. కాని నర్సరీ రైతులకు తీవ్రమైన నష్టాలు మిగిల్చాయి. ఇవి నెలలు తరబడి జీవించే మొక్కలు కాకపోవడం, శీతాకాలంలో మంచు బిందువులు పడుతున్నంత కాలం మాత్రమే చామంతులు వికసిస్తాయి. అనంతరం ఎండిపోతాయి. సీజన్ అయిపోతున్నా మొక్కలు అమ్మకాల జరగక రైతులు లబోదిబోమంటున్నారు.

అమ్మకాలు లేక నర్సరీల్లో మిగిలిన చామంతి మొక్కలు

నేరాలు ఘోరాలు

20 మద్యం సీసాలు స్వాధీనం

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఆదివారం నిర్వహించిన దాడుల్లో ఇద్దరు వ్యక్తుల నుంచి 20 అక్రమ మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సిఐ అర్జున్‌రావు తెలిపారు. పట్టణ పరిధిలో ఒక వ్యక్తి నుంచి 15 మద్యం సీసాలు, నీలాద్రి రావు పేటలో ఒక మహిళ నుంచి 5 మద్యం సీసాలు స్వాధీనం చేసుకుని ఇద్దరుపై కేసులు నమోదు చేశామన్నారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

గాయపడిన యువకుడి మృతి

ప్రజాశక్తి -ముమ్మిడివరం

బైపాస్ రోడ్ పై శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన యువకుల్లో ఒకరు చికిత్స పొందుతూ మృతి చెందారు. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అయినవిల్లి మండలం ఎరకలంకకు చెందిన వడ్డి సిరాజ్ (18), అనాతవరానికి చెందిన తాడి పల్లంరాజు మోటార్‌సైకిల్‌పై ముమ్మిడివరం వైపు వస్తున్నారు. ఈ సమయంలో కాకినాడ నుంచి మలికిపురం వెళుతున్న నల్లి వంశి, జి.మణికంఠ మోటార్‌సైకిళ్ల ఎదురెదురుగా ఢీకొనడంతో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిని అమలాపురం ప్రయివేటు ఆస్పత్రికి తరలించగా వడ్డి సిరాజ్ పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో కాకినాడ జిజిహెచ్ తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం మధ్యాహ్నం సిరాజ్ మతి చెందాడు. ఈ ప్రమాదంలో గాయపడిన మిగిలిన ముగ్గురు యువకులు చికిత్స పొందుతున్నారు. ఎస్ఐ డి.జ్వాలాసాగర్ కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రహదారిపై ట్రాలీ బోల్తా

ప్రజాశక్తి రాజానగరం

దివాన్ చెరువు జాతీయ రహదారిపై ఇనుప ఊచల ట్రాలీ లారీ రహదారి రోడ్డుకు అడ్డుగా తిరగబడింది. దీంతో సుమారు గంటన్నర ట్రాఫిక్ నిలిచిపోయింది. హుటాహుటిన రాజమహేంద్రవరం నుంచి భారీ క్రేన్ సాయంతో తొలగించారు. ఈ ప్రమాదంలో లారీ డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. కాకినాడ నుండి గన్నవరం వెళుతుండగా సాంకేతిక లోపం వల్ల ఈ ప్రమాదం చోటు చేసకున్నట్టు తెలుస్తోంది.

కలుపు మందు తాగిన వ్యక్తి మృతి

ప్రజాశక్తి-చాగల్లు

మనస్తాపంతో కలుపు మందు తాగిన చాగల్లు మండలం మల్లవరం గ్రామానికి చెందిన కాలకంటి సూర్య చంద్రరావు (41) విజయవాడ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మరణించినట్టు ఎస్ఐ ఎ.నరేంద్ర తెలిపారు. చంద్రరావుకు భార్య, ఇద్దరమ్మాయిలు ఒక అబ్బాయి ఉన్నారు. పొలం అమ్మగా వచ్చిన డబ్బుతో చంద్రరావు జల్సాలు, మద్యానికి ఖర్చు చేయడంతో ఇంట్లో వారు అడిగితే ఏం చెప్పాలో తెలియక ఈ నెల 19న కలుపు ముందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడగా విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మృతి చెందాడు.

కట్నం వేధింపులపై కేసు నమోదు

ప్రజాశక్తి - సీతానగరం

భర్త, అత్తమామలు అదనపు కట్నం వేధింపులపై వివాహిత ఆదివారం సీతానగరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీతానగరం గ్రామానికి చెందిన తంగిరాల అహల్యకు తెలంగాణ నాగోల్‌కు చెందిన తంగిరాల రామకృష్ణతో 2022లో వివాహం అయ్యింది. తొలుత వారి కాపురం సజావుగానే సాగింది. భర్త రామకృష్ణ పనికి వెళ్లకుండా అదనపు కట్నం తీసుకురావాలని అహల్యను స్టీల్ వాటర్ బాటిల్‌తో తల మీద కొట్టగా బాధితురాలికి చెవి వినపడకుండా పోయింది. అత్తమామలు, భర్త రామకృష్ణ వేధింపులపై ఆదివారం బాధితురాలు సీతానగరం పోలీసులకు ఫిర్యాదు చేసినట్టు ఎస్ఐ రామ్ కుమార్ తెలిపారు.

గాయపడిన బాలుడు మృతి

ప్రజాశక్తి - సీతానగరం

రోడ్డు ప్రమాదంలో గాయపడిన బాలుడు చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి. సింగవరం గ్రామానికి చెందిన చీకట్ల అఖిల్ వయసు (14) ఈ నెల 22న సింగవరం నుంచి రామచంద్రపురం జగనన్న కాలనీకి స్కూటీపై బంధువుల ఇంటికి వెళుతుండగా వాహనం అదుపు తప్పి కింద పడిపోయాడు. అఖిల్ తలకు బలమైన దెబ్బలు తగిలి గాయాల పాలయ్యాడు. కుటుంబ సభ్యులు వైద్యం నిమిత్తం రాజమహేంద్రవరం ప్రభుత్వాసపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం నిమిత్తం కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ క్రమంలో ఆదివారం అఖిల్ మృతి చెందాడు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని వైద్యులు కుటుంబ సభ్యులకు అందించారు. తండ్రి చీకట్ల శివ ఫిర్యాదు మేరకు సీతానగరం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఎల్ఎ నానాజీ

సిఐటియు క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ (సిఐటియు) కాకినాడ రూరల్ మండలం కమిటీ ఆధ్వర్యంలో ప్రచురించిన క్యాలెండర్‌ను ఎంఎల్ఎ పంతం నానాజీ ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పంతం నానాజీ మాట్లాడుతూ సిఐటియు కార్మికుల సమస్యల మీద రాజీలేని పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కాకినాడ రూరల్ కార్యదర్శి తొట్టిపూడి రాజా, నాయకులు తిరుమలశెట్టి నాగేశ్వరరావు, చింతపల్లి అజయ్‌కుమార్, సత్యనారాయణ, బలరాం, సంగీతరావు, దుర్గాప్రసాద్, రాంబాబు, ఏడుకొండలు, గోవింద్ పాల్గొన్నారు.

క్రీడాకారులను ప్రోత్సహించాలి

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని వైసిపి నియోజకవర్గ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు అన్నారు. కిర్లంపూడికి చెందిన విశ్రాంత ఆర్మీ సైనికులు బందుల నగేష్, అతికంశెట్టి అనిల్, అంతర్జాతీయ కోకో రిఫరీ కర్రి శ్రీనివాస్‌లను ఆదివారం సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతం నుంచి ఆర్మీలో సేవలు అందించి గ్రామానికి గుర్తింపు తెచ్చారన్నారు.

తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు

'ప్రజాశక్తి'తో ఆర్‌డబ్ల్యూఎస్ ఇన్‌ఛార్జ్ ఎస్ఇ ఎన్.భారతి

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

జిల్లాలో అన్ని సీజన్లను దృష్టిలో ఉంచుకుని తాగునీటి ఎద్దడి లేకుండా ఎప్పటికప్పుడు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని జిల్లా గ్రామీణ నీటి సరఫరా పథకం ఇన్‌ఛార్జ్ ఎస్ఇ ఎన్.భారతి అన్నారు. తాగునీటి అవసరాల కోసం ప్రభుత్వం నిధులను కేటాయించిందని ఆమె వివరించారు. అన్ని ప్రాంతాలకు సక్రమంగా తాగునీటీని అందించేందుకు ప్రత్యేక ప్రణాళికలు తయారు చేయడంతో పాటు చేతి పంపులన్నింటినీ మరమ్మతులు చేయిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజాశక్తితో ఆమె పలు విషయాలను పంచుకున్నారు.

జిల్లాలో ఎన్ని రక్షిత మంచినీటి పథకాలు ఉన్నాయి.?

జిల్లాలో ప్రస్తుతం 3,384 చేతి పంపులు పని చేస్తున్నాయి. ఎక్కువగా ప్రత్తిపాడులో 466, తునిలో 456, రౌతులపూడి మండలంలో 390, శంఖవరం మండలంలో 340 ఉన్నాయి. రక్షిత మంచినీటి పథకాలు 792, సమగ్ర రక్షిత మంచినీటి పథకాలు 22 ఉన్నాయి.

జల్ జీవన్ మిషన్ పనుల పురోగతి ఎలా ఉంది.?

జిల్లాలో 7 నియోజకవర్గాల్లో రూ.40766.11 లక్షల అంచనా విలువతో 874 పనులు మంజూరయ్యాయి. ఇప్పటి వరకు రూ.16210.42 లక్షల ఖరీదైన 551 పనులు పూర్తి అయ్యాయి. 272 పనులు పురోగతిలో ఉన్నాయి. 51 పనులు ప్రారంభం కావాల్సి వుంది.

హౌసింగ్ కాలనీల్లో జల్ జీవన్ మిషన్ పనుల పురోగతి ఎలా ఉంది.?

జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో రూ.22124.61 లక్షల అంచనా విలువతో 673 పనులు మంజూరయ్యాయి. ఇందులో రూ.11153.89 లక్షల విలువైన 188 పనులు ఖరారు అయ్యాయి. ఇందులో 175 పనులు పూర్తి కాగా, 5 పనులు పురోగతిలో ఉన్నాయి. మరో 8 పనులు ప్రారంభం కావాల్సి ఉంది.

ఇంటింటికీ కొళాయి కనెక్షన్ల పరిస్థితి ఏంటి...

జిల్లాలో 385 పంచాయతీల్లో 667 ఆవాసాలున్నాయి. 3,89,205 గృహాలుండగా 3,15,568 నివాస గృహాలకు కుళాయి కనెక్షన్లు ఉన్నాయి. 73,637 ఇళ్లకు కనెక్షన్లు ఇవ్వాల్సి ఉంది.త్వరలోనే వాటికీ కొళాయి కనెక్షన్లు ఇచ్చేందుకు చర్యలు చేపడతాం.

సమగ్ర మంచినీటి పథకం నిర్వహణకు నిధులు కొరత ఉందా...

సమగ్ర మంచినీటి పథకం నిర్వహణకు సంబంధించి 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను 15వ ఆర్థిక సంఘం నిధులు మంజూరయ్యాయి. 20 పనులకు రూ.16.82 కోట్ల అంచనా విలువతో నిధులు మంజూరయ్యాయి. ఇప్పటి వరకూ రూ.38.86 లక్షలు ఖర్చు అయ్యాయి. ఇంకా రూ. 16.43కోట్లు మంజూరు కావాల్సి ఉంది.

జిల్లాలో తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు ?

జిల్లాలో రక్షిత మంచినీటి సరఫరా పథకాల మరమ్మతుల నిమిత్తం నాన్ సిఆర్‌ఎఫ్ గ్రాంట్ నుంచి ప్రతిపాదనలు రూపొందించాము. జిల్లాలో తాగునీటి ఎద్దడి ఉన్న గ్రామాలను ప్రాధాన్యతా క్రమంలో గుర్తించి, సిఎండిఫ్ నిధుల నుంచి పనులు మంజూరు అయ్యాయి.

సమ్మర్ యాక్షన్ ప్లాన్ ఎలా ఉండబోతోంది...

తీవ్ర నీటి ఎద్దడి ఎదుర్కొంటున్న ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయనున్నాం. బోర్లు, చేతిపంపులు, పైపులైన్లకు మరమ్మతులు చేపట్టడానికి ప్రతిపాదనలు తయారు చేస్తున్నాం. ప్రధానంగా కాకినాడ రూరల్ తూరంగి, మహాలక్ష్మి నగర్, వాకలపూడి, తాళ్ళరేవు మండలం తదితర ప్రాంతాలకు రవాణా సౌకర్యం ద్వారా ఏటా సరఫరా చేస్తున్నాం. ఈ ఏడాదీ ముందుగానే అన్ని ఏర్పాట్లు చేసుకుంటున్నాం.

సేవలకు సత్కారం...

గణతంత్ర దినోత్సవాన్ని ఆదివారం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు విభాగాల్లో అత్యుత్తమ సేవలు అందించిన ప్రభుత్వ అధికారులు, సిబ్బందికి ఉత్తమ సేవా పురస్కారాలను అందించారు. ఆయా జిల్లాల్లో కలెక్టర్ల నుంచి వారు పురస్కారాలను స్వీకరించారు. అలాగే డివిజన్, మండల స్థాయిల్లోనూ ఉత్తమ సేవలు అందించిన అధికారులు, ఉద్యోగులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందించారు.

కాకినాడ కలెక్టర్ షాన్‌మోహన్ సగిలి నుంచి నుంచి అవార్డులు అందుకుంటున్న గ్రహీతలు వరుసగా లక్ష్మీనారాయణ, ఎం.శ్రీనివాస్, ఎం.గంగారామ్, ఎం.సూర్యభాస్కర్, ఎఒ జ్యోతి, తాళ్లరేవు తహశీల్దార్ త్రినాథరావు, గండేపల్లి కానిస్టేబుల్ వీరబాబు, డిపిఆర్ఒ సిబ్బంది సి.బాబూరావు, జె.సతీష్‌బాబు, కరప మాజీ సర్పంచ తాతీలు, కరప ఎస్ఐ సునీత, గండేపల్లి ఎంపిడిఒ బుజ్జి, పెద్దాపురం వ్యవసాయ డిప్యూటీ డైరెక్టర్ హరి, పులిమేరు వ్యవసాయ సహాయకుడు అఖిల్, యు.కొత్తపల్లి ఇఒపిఆర్‌డి హరికృష్ణ, ఏలేశ్వరం లైబ్రేరియన్ కవికొండల సత్యనారాయణ

తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి నుంచి అవార్డులు అందుకుంటున్న తాళ్లపూడి ఎంపిడిఒ రమణ, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆర్‌కె.రామచంద్ర, ధవళేశ్వరం ఎస్ఐ హరిబాబు, గోకవరం పంచాయతీరాజ్ ఎఇ అబ్బాయిదొర, గోకవరం ఎంపిడిఒ గోవింద్, కడియం విఆర్ఒ శ్రీనివాసకృష్ణ, విఆర్ఎ వీర్రాజు, కడియం హెచ్ఒ సుధీర్, కడియం ఎంపిడిఒ రమేష్, కడియం ఎస్ఐ దుర్గాప్రసాద్, జైలు మాస్టర్ శ్రీనివాస్

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ కలెక్టర్ మహేష్‌కుమార్ నుంచి పురస్కారాలు తీసుకుంటున్న అధికారులు వరుసగా... డిసిఒ మురళీకృష్ణ, ఆలమూరు తహశీల్దార్ కార్యాలయం గుమస్తా కెవివి.సుబ్రహ్మణ్యం, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి పిఎం.గోవిందరెడ్డి, అంబాజీపేట ఎంపిహెచ్ఒ ప్రసాద్, అమలాపురం డాక్టర్ అన్నపూర్ణ, ఆత్రేయపురం ఎంపిడిఒ వెంకటరమణ, ఆత్రేయపురం ఉపాధ్యాయులు రాజ్‌కుమార్, అమలాపురం డాక్టర్ సందీప్, కొత్తపేట పల్లాలమ్మ ఇఒవెంకటేశ్వరరావు, కొత్త పేట ఆర్‌డిఒ శ్రీఖర్, ముమ్మిడివరం ఎంపిడిఒ వెంకటాచారి, పి.గన్నవరం కానిస్టేబుల్ నరేష్, రామచంద్రపురం ఎఇలు రమణ, ఎంవి.రమణ, రామచంద్రపురం ఆర్‌డిఒ అఖిల, సొసైటీ సిఇఒ పెంకే వెంకటరమణ, కొత్తపేట ఎస్ఐ సురేంద్ర, ఉప్పలగుప్తం ఫీల్డ్ అసిస్టెంట్ ధనలక్ష్మి

'నియోజకవర్గంతో విడదీయరాని బంధం'

ప్రజాశక్తి - ఏలేశ్వరం, ప్రత్తిపాడు

ప్రతిపాడు నియోజక వర్గంతో విడదీయరాని బంధం తన కుటుంబానికి ఉందని ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జ్ ముద్రగడ గిరిబాబు అన్నారు. ఆదివారం మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభంతో కలిసి ఏలేశ్వరంలో ఆయన పర్యటించారు. బాలాజీ సెంటర్లో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు తరాల నుంచి ప్రతిపాడు నియోజకవర్గ ప్రజలు మా కుటుంబాన్ని ఆదరిస్తున్నారని అన్నారు. ఈ పర్యటనలో వైసిపి పట్టణ అధ్యక్షుడు శిడగం వెంకటేశ్వరరావు, కౌన్సిల్ వైస్ చైర్‌పర్సన్ శిడగం త్రివేణి, కౌన్సిలర్లు బదిరెడ్డి గోవింద్, సామంతుల సూర్యకుమార్, సుంకర రాంబాబు, ఎంపిటిసి ఇజనగిరి ప్రసాద్, నాయకులు పాల్గొన్నారు. అలాగే ప్రత్తిపాడు మండలం శరభవరం గ్రామంలో వారు పర్యటించారు. వైసిపి పాలనలో అమలు చేసిన పథకాలను కూటమి ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. నియోజకవర్గంలో వైసిపిని బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శంఖవరం ఎంపిపి పర్వత రాజబాబు, నాయకులు గౌతు స్వామి, సర్పంచ్ గోనగాల అప్పలరాజు, ఈగల అప్పారావు, అమరాధికాశీ, జల్లిగంపల ప్రభాకరరావు, బంకు శ్రీనుపాల్గొన్నారు.

హిమావతి నేత్రాల దానం

ప్రజాశక్తి - తాళ్లరేవు

స్థానిక జర్నలిస్టు పూడా వెంకటరమణ సతీమణి పూడా హిమావతి (45) ఆదివారం అకాల మరణం చెందారు. ఈ సందర్భంగా ఆమె నేత్రాలను బాదం బాలకృష్ణ ఐ బ్యాంకుకు దానం చేశారు. ఈ సందర్భంగా విలేకరి వెంకటరమణను మాజీ ఎంఎల్ఎ చెల్లి వివేకానంద, కూటమి నేతలు గుత్తుల సాయి, టేకుమూడి లక్ష్మణరావు, అత్తిలి బాబురావు, వాడ్రేవు వీరబాబు, వేగేశ్న భాస్కరరాజు, ధూళిపూడి బాబీ, జక్కల ప్రసాద్ బాబు, పిల్లి సత్తిబాబు, కట్ట త్రిమూర్తులు, ప్రజా సంఘాల నాయకులు టేకుమూడి ఈశ్వరరావు, వల్లు రాజబాబు, స్థానిక విలేకరులు పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.

పలువురికి ఉత్తమ సేవా అవార్డులు

ప్రజాశక్తి - పిఠాపురం

మండలానికి చెందిన తహశీల్దార్ పి.గోపాలకృష్ణ, మున్సిపల్ కమిషనర్ ఎం.కనకారావు, ఎంపిడిఒ పి.చిన్నారావు, క్రైం కానిస్టేబుల్ విష్ణు, మున్సిపల్ కార్యాలయం జూనియర్ అసిస్టెంట్ ఆదిలక్ష్మి, ఇందిరానగర్ సచివాలయం వెల్ఫేర్ అండ్ డిజిటల్ అసిస్టెంట్ సునీల్, వేణుగోపాల స్వామి దేవస్థానం అర్చకులు జనార్ధనాచార్యులు ఉత్తమ సేవా అవార్డులు అందుకున్నారు.

నూతన బోరును ప్రారంభించిన ఎంఎల్ఎ

ప్రజాశక్తి - సామర్లకోట

మహాశివరాత్రి ఉత్సవాల నేపథ్యంలో తరలివచ్చే భక్తుల కోసం సామర్లకోట భీమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణం వద్ద ఏర్పాటు చేసిన నూతన బోరును ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప, కుడా చైర్మన్ తుమ్మల రామస్వామి ఆదివారం ప్రారంభించారు. దాత సానిపల్లి కిషోర్ పద్మా దంపతుల ఆర్థిక సాయంతో మంచినీటి బోరును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ బల్ల నీలకంఠం, ట్రస్ట్ బోర్డ్ మాజీ చైర్మన్లు డాక్టర్ చందలాడ అనంత పద్మనాభం, కంటే జగదీష్ మోహన్‌బాబు, కూటమి నాయకులు విత్తనాల వెంకటరమణ, రాజా సూరిబాబు రాజు, అడబాల కుమారస్వామి, నిమ్మకాయల కిరణ్, యార్లగడ్డ చిన్ని, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

డాక్టర్ మలిరెడ్డి సేవలు చిరస్మరణీయం

ప్రజాశక్తి - గొల్లప్రోలు

విద్యా వైద్య రంగాలకు డాక్టర్ మలిరెడ్డి వెంకట్‌రాజు చేసిన సేవలు చిరస్మరణీయమని డాక్టర్ ఎంవిఆర్ హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ ఛైర్మన్, బ్యాంక్ ఆఫ్ ఇండియా విశ్రాంత జోనల్ మేనేజర్ రెడ్ల శేషగిరిరావు కొనియాడారు. ఆదివారం గొల్లప్రోలులోని డాక్టర్ మలిరెడ్డి వెంకటరాజు పాఠశాలలో వెంకటరాజు స్మారక సభను నిర్వహించారు. ముందుగా జాతీయ పతాకాన్ని డాక్టర్ పసుపులేటి మధుసూదన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ వెంకట్రాజు వైద్యవృత్తి కొనసాగిస్తూనే సమాజాభివృద్ధికి పాటుపడ్డారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ కష్ణవేణి, డాక్టర్ ఎం వి ఆర్ హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ సభ్యులు డాక్టర్ పబ్బినీడి రఘునాథ్, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత మెగా వైద్య శిబిరం

ప్రజాశక్తి - కరప

మండలంలోని నడకుదురుకి చెందిన వెంకటరమణ మెడికల్స్ అధినేత, కరప మండల కెమిస్ట్రీ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ యాసలపు విష్ణుమూర్తి, వెంకట సాయి క్లినిక్ లు సంయుక్తంగా గురజానపల్లి శివారు అడవిపూడిలోని ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అనుసూరి శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ పంపన కన్నారావు, గ్రామ పెద్ద కోట శ్రీను, గ్రామస్తులు పాల్గొన్నారు.

3వ రోజు నాటిక పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని చంద్రమాంపల్లిలో స్నేహ ఆర్ట్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉభయ తెలుగు రాష్ట్రాల స్థాయి నాటికుల పోటీలు 3 వరోజు ఆదివారం ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను ఎపి సాంస్కృతిక నాటక పరిషత్తుల సమాఖ్య అధ్యక్షులు బుద్దాల వెంకట రామారావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పంపన దయానంద బాబు, గొందేసి రాజా పాల్గొన్నారు.

ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్
అనాతవరం బ్రాంచి
డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా

బంగారు నగల వేలం ప్రకటన

ఈ క్రింది చూపబడిన ఖాతాదారులు మా బ్రాంచి యందు తమ బంగారు ఆభరణములు హామీపై పొందిన అప్పులు తిరిగి చెల్లించమని అనేక డిమాండ్ నోటీసులు ఇచ్చిననూ అప్పులు తిరిగి చెల్లించని కారణంగా బ్యాంక్ నిబంధనల ప్రకారం **తేది.19.02.2025న సా॥ 4.00 గం॥ల నుండి బ్యాంకు ఆవరణలో** బంగారు ఆభరణములు బహిరంగ వేలం వేయబడును.

అకౌంట్ నెం.	ఖాతాదారుని నెం.	ప్రస్తుత బకాయి తేది.24.01.2025 నాటికి	స్థూల బరువు గ్రా॥లలో
072603214001648	లేటు తూనుగుంట్ల వెంకట హనుమంతరావు, తండ్రి : లేటు రంగారావు, చిరునామా: 8-63, మార్కెట్ వీధి, ముమ్మిడివరం, ముమ్మిడివరం మండలం, డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆంధ్రప్రదేశ్-533216	రూ. 3,08,708.71 పై.	84.300

షరతులు నియమ నిబంధనలు మరియు ఇతర వివరములు కొరకు బ్రాంచిని సంప్రదించగలరు.
ఫోన్ నెం.: 08856-248425, మొబైల్ నెం.: 89259 50726
తేది: 27.01.2025 బ్రాంచ్ మేనేజర్

యానాంలో ఘనంగా గణతంత్ర దినోత్సవం

ప్రజాశక్తి - యానాం

యానాంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక జిఎంసి బాలయోగి క్రీడా మైదానంలో పరిపాలనాధికారి ఆర్.మునిస్వామి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ పాల్గొన్నారు. పోలీసుశాఖ నుంచి గౌరవ వందనం స్వీకరించారు. విజేతలకు బహుమతులు అందించారు.

IN THE COURT OF THE IV ADDITIONAL DISTRICT JUDGE AT KAKINADA
O.P.No.14/2022

Between:-
A.P.STATE FINANCIAL CORPORATION,Represented by its Branach Manager,Kakinada. ...Petitioner
And
M/s Vensa Biotek Ltd.,Rep., byits Managing Director, Sri. B.Ravindranadh, S/o.Venkataraju, D.No.16-1-37B, Kottur, Samalkota, E.G.District, & Others ... Respondents
To.
1. M/s Vensa Biotek Ltd.,Rep., byits Managing Director, Sri. B.Ravindranadh, S/o.Venkata raju, D.No.16-1-37B,Kottur, Samalkota, E.G.District,
5. Sri B.Ravindranadh S/o. Venkata Raju,D.No.16-1-37B,Kottur, Samalkota, E.G.District,
6. Sri V. Gopikrishna Executive Director M/s Vense Biotek Ltd, B7,SBI Colony Peddapuram, E.G.District.

పై నెంబరు పిటీషన్‌లో 1వ ,5వ మరియు 6వ రెస్పాండెంట్లు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను మీరు తీసుకొనకుండగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు **ది.30-01-2025** తేదికి వాయిదా వేసినారు మీరు ఆ రోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని మీ వకీలు గారి ద్వారా గాని హాజరయి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై పిటిషను మ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
KARRA VENU
Advocate, Kakinada
Cell 9848548272

మహారాజశ్రీ 9వ అదనపు జిల్లా కోర్టు కొవ్వూరు,పశ్చిమగోదావరిజిల్లా/తూర్పు గోదావరిజిల్లా
I.A.No.1051/2024in
O.S.No.93/2015

Between
Gvda Sitaramanjaneyalu and Others ...వాదులు
and
Gvda Venkataramana Sitaramanjaneyulu and Others ...ప్రతివాదులు

పై నంబరు దావాలోని **I.A.No.1051/2024లో** యిందలి ప్రతివాదులు అయిన
ఆర్.5. శ్రీమతి మద్దిపాటి రామలక్ష్మి,
ఆర్.6. మద్దిపాటి గంగాధర్‌రావు,
ఆర్.7. మద్దిపాటి సుబ్బారావు,
ఆర్.11. ముల్లంగి సాలమరాజు,
ఆర్.12. ముల్లంగి సక్కుబాయి,
ఆర్.16. శ్రీమతి ప్రత్తిపాటి నాగమణి,
ఆర్.17. శ్రీమతి పెందుర్తి భారతి,
ఆర్.21. శ్రీమతి గారపాటి రామలక్ష్మి తులసి,
ఆర్.22. బిక్కిన రామారావు,
ఆర్.23. బిక్కిన సాయిక్రిష్ణ,
ఆర్.26. ఏలేటి ప్రకాశం, వార్లకు శ్రీ కోర్టు వారు ఎన్నిమార్లు మీకు నోటీసులు పంపించినను కావాలని కాలయాపన చేస్తు తిరస్కరిస్తున్నారు. అందువలన **ది.03-02-2025** సం॥రం తేదీన మీరు స్వయముగా కాని మీ లాయరు గారు ద్వారా హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియ పరచవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం
ఎం.డి.వరప్రసాద్
అడ్వకేట్
కొవ్వూరు
27-01-2025 సెల్:9440596157